
6వ కథ

# దక్షిణం వైపు వాటా

## శృంగార కథా మాలిక



**రా**జేశ్వరికి వాసు ఓ పెద్ద న్యూసెన్సుగా తయారయ్యేడు. ఎవరితోనైనా చెప్దామంటే 'ఈ కాలంలో కుర్రాళ్ళంతా ఇంతే' అంటూ కొట్టిపారేస్తారు. లోకంలో వున్న కోట్లాది కుర్రాళ్ళ గురించి తనకెందుకు? వాసూ సవ్యంగా ప్రవర్తిస్తే తనకంతే చాలు.

అసలు పొరపాటు ఈయనది. ఎప్పుడూ ఏదో అయోమయవు మనిషిలా వుంటారు. తలంతా నెరిసిపోయి పెద్దవాడిలా కనబడతారు. తనకంటే పదిహేనేళ్ళు పెద్ద. కానీ ఇంకా అంతకంటే ఎక్కువ తేడా వున్నట్టు కనబడతారు. తన మొఖం తీరుతెన్నులు చక్కగా అమిరివుండడం వల్లా, కాస్త శ్రద్ధ తీసుకోవడం వల్లా వున్న వయసు కంటే కాస్త చిన్నదానిలా అనిపిస్తుంది. పిల్లలు పుట్టకపోవడం వల్ల ఒంట్లో జిగి, బిగి అలాగే వున్నాయి. పైగా వున్నంతలో కాస్త శుభ్రమైన బట్టలు వేసుకుంటుంది.

ఈయన పాత రకంగా బట్టలు కుట్టించుకుంటారు, గడ్డం ఎప్పుడూ మాసేవుంటుంది. పైగా సైకిలు మీద ఫైల్స్ వేసుకుని ఇంటికి తెచ్చే అలవాటొకటి. నాటకాల్లో 'నలుగురు ఆడపిల్లల తండ్రి', 'బతకలేక బడిపంతులు' వేషం వేసేవాళ్ళలా వుంటారు. ఎన్నోసార్లు చెప్పింది తను– శుభ్రంగా జుట్టుకు రంగేసుకుని బుష్ షర్టులు వేసుకోండని. 'ఇప్పుడే రంభ వరించాలి?' అంటారు. వరించడానికి రంభే కావాలా? భార్య సరిపోదా?


రూపేకాదు మాట కూడా అదో రకం. అన్నిటికీ నిస్పృహగా మాట్లాడతారు. చీరల గురించి మాట్లాడితే 'ఏం చీరలో, ఏం లోకమో, ప్చ్' అంటారు. సినిమాల గురించి మాట్లాడబోతే 'ఏం సినిమాలో, ఏం లోకమో' అంటారు. ఆయన్తో మాట్లాడడమే ఓ పెద్ద శిక్ష. తనకు పొద్దుపోవడం ఓ పెద్ద సమస్య. పెళ్ళిలో నాన్నగారి కొలీగ్స్ బహుమతిగా ఇచ్చిన టూ–ఇన్–వన్ అక్కరకు వచ్చింది. పాటలు వినడమే పెద్ద కాలక్షేపం.

పుస్తకాలు చదవడం కూడా తనకిష్టమే. కొనుక్కునే తాహతు లేదు కాబట్టి అద్దె పుస్తకాల షాపుకెళ్ళి తీసుకునేది. ఆ షాపు ఓనరు కుర్రాడూ తోడుగా నిరుద్యోగులైన స్నేహితులూ చికాకు తెప్పించేశారు. ఏ మాగజైన్ జూసినా ఏదో ఒక సెక్స్ కథ వుండక తప్పదు. ఒకటో, రెండో అలాంటి బొమ్మలూ వుంటాయి. తను మాగజైన్ తీసుకుని అటూ, ఇటూ తిరగేస్తుంటే అలాంటి కథలో, బొమ్మలో రాగానే వాళ్ళు తన మొహంకేసి ఆసక్తిగా చూసేవారు. తన రియాక్షన్ ఎలా వుంటుందాని.

ఏం ఆడవాళ్ళు మాత్రం సెక్స్ కథలు చదవకూడదా? అవన్నీ మగవాళ్ళ పొత్తేనా? దేవుడు మనిషిని సృష్టించినప్పుడు– ఆడైనా మగైనా– రుచులూ, అభిరుచులూ ఇచ్చేడు. కొంతమంది కనబరచుకుంటారు. కొందరు కనబరచుకోరు.

అందరు ఆడవాళ్ళూ ఒకలా వుండరు. తన ఫ్రెండు లక్ష్మికి పచ్చిగా రాస్తే పరవశం. తనకది నచ్చదు. సగం రాసి తక్కినది మన ఊహకి వదిలేస్తే బాగుంటుంది. అలాగే మొగవాళ్ళూను. వాళ్ళలోనూ డిగ్రీలుంటాయనుకుంటాను.

•బాసూ ప్రసాద్•




మగవాళ్ళంతా రసిక శిఖామణులూ, ఆడవాళ్ళంతా అయినుగడ్డలూ అనుకుంటారు ఈ కుర్రగాంగు. తన క్లాసుమేటు సుందరి చెప్పింది చూస్తే వీడియో షాపులోను ఇదే బాధట! పేరు అదోలా వున్నా, సినిమా గ్రేడింగులో ఎక్కులున్నా అదోలా చూస్తారట. చదివినంత మాత్రాన, చూసినంత మాత్రాన చెడిపోతారా? అలా అయితే మగాళ్ళు అందరూ చెడిపోయిన వాళ్ళేనా?

ప్రాణం వినుగువుట్టి పుస్తకాల షాపుకి వెళ్ళడం మానుకుంది. అదృష్టవశాత్తూ పక్కింట్లోకి మహాలక్ష్మి గారు వచ్చి చేరింది. వాళ్ళాయన స్కూల్లో లైబ్రేరియన్. ఏ పుస్తకం కావాలన్నా ఇంటికి తెచ్చేస్తాడు. మహాలక్ష్మి కలువుగోలు మనిషి 'పుస్తకాలు ఏం చదవలాన్నా నాకు చెప్పండి,తెప్పించి పెడతాను. మా అబ్బాయి వాను ఉన్నాడు. ఏవైనా ఇంట్లో పనులు ఉంటే చెప్పి చేయించుకోండి. ఇరుగుపొరుగన్నాక ఆ మాత్రం చేసుకోకపోతే ఎలా?' అంది.

వానుకూడా బుద్ధిమంతుడే. చెప్పిన పని చేస్తూ, చేదోడు వాదోడుగా ఉండేవాడు. సరదాగా కబుర్లు చెప్పేవాడు. వాళ్ళ నాన్న తెచ్చే పుస్తకాలే కాకుండా ఫ్రెండ్స్ నడిగి పత్రికలూ, పుస్తకాలూ తెచ్చి పెట్టేవాడు. షాపు నుంచి ఏ రకమైన పత్రికైనా సరే ప్రశ్నలడక్కుండా తెచ్చి పెట్టేవాడు. 'ఆంటీ' అంటూ వెంట తిరిగే వాడు. కానీ అతనిలో క్రమంగా మార్పొచ్చింది. సీరియల్స్, సినిమాలు చూశాక 'ఆంటీ' అనేది ఒక రొమాంటిక్ పదార్థం అనిపించిందేమో! ఈయన వాలకం చూసి మా ఇద్దరి మధ్యా శారీరక సంబంధం లేదేమో. తను

వరాల ఆకలితో కరకరలాడుతోందని అనుకున్నాడులా వుంది. తన వెంటపడడం మొదలెట్టాడు. ఓ రోజు తను నేలమీద కూర్చుని లేవబోతుంటే తొట్రుపడి మెడలో ఉన్న వెంకటేశ్వరస్వామి లాకెట్ ఎగిరి జాకెట్టు మధ్యలో ఇరుక్కుంది. పైటజారి అది కనబడింది కూడా. 'ఏడు కొండలవాడు రెండు కొండల వాడయ్యాడు' అన్నాడు ఎదురుగా ఉన్న వాసు. తన ఛాతీకేసి చూసుకోగానే అర్థమయ్యింది తనకు. చమత్కారానికి నవ్వు వచ్చింది. ఆపుకోలేక పోయింది. అప్పటి నుంచీ పేట్రేగిపోయాడు.

ఓ సారి వాళ్ళింట్లో టీవీ చూస్తుంటే తను పక్కకు జరిగి 'నీకీ చోటు చాలా?' అనడిగింది అతను కూచుంటానన్నప్పుడు.

'నాకు బెత్తెడు చోటు చాలు' అని అని మెల్లిగా కలిపాడు వాళ్ళ అమ్మ దూరంగా ఉండడం చూసి.

ఇంకోసారి 'పళ్ళు తెచ్చి పెడతావా వాసూ?' అంటే 'మీకే ఉన్నాయిగా పచ్చటి దబ్బపళ్ళు' అన్నాడు. తనకి అర్థమయినా 'ఎక్కడున్నాయి?' అని ఓపెన్‌గా అడిగేసింది అతని నోర్మూయించాలని. తొట్రుపడకుండా 'నిన్న అంకుల్ బుట్టలో తెచ్చినవి దబ్బపళ్ళనుకొన్నాను' అని కమ్ముకున్నాడు. తెలివి బాగానే వుంది!

మహలక్ష్మి గారితో ఓసారి అనబోయింది 'మీ వాసు ఈ మధ్య అదోలా మాట్లాడుతున్నాడు గమనించారా?' అని. ఆవిడ వినిపించుకొంటేగా! 'వాడు చిన్నప్పటి నుంచీ తెలివైన వాడే. బుద్ధిమంతుడు కూడానూ. భలే చమత్కారంగా మాట్లాడతాడు. సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఎక్కువ' అని చెప్పుకొచ్చింది. 'సెన్సాఫ్ హ్యూమర్' కాదు తల్లి 'హ్యూమరాఫ్ సెక్స్' అని చెప్పబుద్ధి వేసింది. ఆవిడ పాద ఆవిడే. అవును మరి. ఒక్కగానొక్క కొడుకు. క్లాస్‌లో ఫస్ట్ వస్తాడు. ఇంట్లో పనులు చేసిపెడతాడు. వాటి గురించి చెడుగా చెబితే ఎవరు నమ్ముతారు? అందునా తల్లి నమ్ముతుందా?

వాసు పుస్తకాలూ, మాగజైన్లు ఇచ్చి వెళ్ళిపోవటం లేదు. 'ఆంటీ ఈ బొమ్మ చూశారా? వెనకాల బాగా ఎత్తుగా వేసాడు. అన్నాచరల్‌గా వుంది కదూ' అనో 'ఈ కథ చదివారా? దీంట్లో ఓ కుర్రాడు ఇంటిపక్కావిడతో సంబంధం పెట్టుకుని ఊరంతా చెప్పకుంటాడు. అది అన్యాయం కదూ. నేనైతే అలా చేయను! అనో అనడం మొదలెట్టాడు. తనకి హింట్స్ ఇస్తున్నాడేమో. 'నన్ను చేరదీసినా గుట్టుగానే ఉంచుతాను' అని. తను మామూలుగానే సంసారం చేసుకుంటోందనీ, పిల్లలు పుట్టకపోవడానికి శారీరక లోపమో, ప్రయత్న లోపమో కారణం కాదని ఆ కుర్రాడికి విప్పి చెప్పడం ఎలా?

పోనీ పుస్తకాలు తెప్పించుకోవడం మానేద్దామా అంటే అదొక వ్యసనమై కూచుంది. చిన్నప్పుడు అన్నయ్య తన ఫ్రెండ్స్ దగ్గర్నుంచి సెక్స్ పుస్తకాలు దొంగతనంగా తెచ్చి పరుపు కింద దాచేవాడు. వాడికి తెలీకుండా తను చదివేది. పసిగట్టేడేమో తరువాత తనకు అందకుండా చేశాడు. ఆ పుస్తకాల్లో ఉండే కథలు ఇప్పుడు మామూలు పుస్తకాల్లోనే వచ్చేస్తున్నాయి. ఎవరూ దాచి పెట్టుకోవడం లేదు. ఇప్పుడీ కుర్రాడి కారణంగా తన సరదా చంపుకోవడం బాధగా ఉంది.



ఓ సారి ఏదో కింద పడితే తను చటుక్కున వంగింది. పైట నేలమీద పడింది. వాసు ఎదురుగానే ఉన్నాడు. 'మీరలా వంగితే ఎలా?' అన్నాడు సీరియస్‌గా మొహం పెట్టి.

'నీకేం కష్టం? నడుం పట్టేసినా నాకే కదా?' అంది తను అతి తెలివిగా.

'పీత కష్టాలు పీతవన్నట్టు మా కష్టాలు మాకున్నాయి' అన్నాడు వాసు. తను బిత్తరపోయింది. అర్థం కాగానే ఫక్కుమంది.

తనకిదో రోగం. నవ్వు ఆపుకోలేదు. కాలేజి రోజుల్లో వెంటబడి అల్లరిచేసే కుర్రాళ్ళ కొంటె మాటలకు కూడా నవ్వేసేది. వెంట వచ్చే ఫ్రెండ్స్ తిట్టేవారు. 'వాళ్ళు కనుమరుగయ్యే వరకైనా ఆపుకోలేవా' అని. వాళ్ళంతే. కుర్రాళ్ళు వెళ్ళిపోయాక తన కంటే పడిపడి నవ్వేవాళ్ళు.

ఆ వేళ నవ్వినందుకు తనని తానెంత తిట్టుకుందో! కానీ ఏం లాభం? వాసుకి 'పుష్' ఇచ్చినట్టయింది.

ఓసారి వాళ్ళ ఫ్రెండు వాసు ఇంట్లో అరటికాయ బజ్జీలు తింటున్నాడు. తింటూ 'మీ కాంపౌండులో అరటి చెట్లున్నాయా?' అని అడిగేడు. తను టీవీ చూస్తూ అక్కడే ఉంది.

'చెట్లు లేవు కానీ బోదెలు మాత్రం ఉన్నాయి' అన్నాడు వాసు తనకేసి ఓ చూపు విసురుతూ.

తనకి మతిపోయింది. తన తొడల గురించే అంత మాటన్నాడా? పైన ప్రస్ఫుటంగా కనబడే వాటి గురించి అన్నాడంటే అర్థం చేసుకోవచ్చు. కానీ ఎక్కడో లోపల కనబడకుండా దాగి వుండే వాటి గురించి, వాటి ఆకారం గురించి, నునుపు గురించి, పోలికల గురించి ఎంతో ఆలోచించుకుని ఉండందే అలా మాట్లాడగలడా? నగ్నంగా అతని ఎదుట నిలబడినట్లనిపించింది. కప్పుకొన్న దుప్పటి కిందకు లాక్కుంది. సినిమా రుచించక ఇంటికి వచ్చేసింది.

అబ్బే అంత ఊహ పోయుండదు అనిపించింది కొంతసేపటికి. తరువాత గుర్తొచ్చింది. క్రితంవారమే వచ్చి 'రంభకా పేరెలా వచ్చిందో తెలుసా ఆంటీ?' అనడం. తనకి తెలిసినా 'మళ్ళీ ఇంకో అమ్మాయిని కూడా ఊర్వశి అనడం ఎందుకని రంభ అని పేరు పెట్టారు' అని తరిమేసింది. అందువల్ల అతను అన్నీ తెలిసే వాగుతున్నాడన్న మాట. అదృష్ట వశాత్తూ వాళ్ళ ఫ్రెండ్స్‌కి అర్థం కాలేదు. అయివుంటే? వాసు తీరు ఆయనకీ అర్థంకాదు. చూచాయగా చెప్పబోయినా కొట్టి పారేసారు. 'నువ్వేమైనా కన్నెపిల్లవనుకుంటున్నావా?' అని వేళాకోళం ఒకటి పైగా. తనే ఏదోలా కంట్రోల్ చేయాలి.

వాసూకి ఉత్సాహంగా ఉంది. రాజేశ్వరి ఆంటీ లైన్లోకి వస్తున్నందుకు 'తన క్లాసుమేటు శేషు చెప్పినది అక్షరాలా నిజం. మొగుడు సరిగా లేని నడివయస్కులైన ఆడాళ్ళు తనలాటి కుర్రాళ్ళంటే పడిఛస్తారు. ప్రౌఢలకు సెక్స్ కోరికలు విపరీతంగా ఉంటాయట. మొగుడికి అవి తీర్చే ఓపికా, తీరికా

ఉండవు. అందువల్ల తనలాంటి వాడిని మరిగి అన్నీ దోచిపెడతారట. కొంతమంది ఎదురు కూడా పెడతారట. తనకి ఎదురు బొదురూ వద్దులే. తను తృప్తిపడి, తనను తృప్తిపరిస్తే అంతే చాలు. తను ఆమెను అల్లరి పెట్టడు, ఎవరికీ చెప్పడు, శేషుక్కూడా.

ఆంటీ తనను 'ఎంకరేజ్' చేస్తోంది కానీ ఆహ్వానించడం లేదింకా. తన జోక్స్‌కి పడిపడి నవ్వుతుంది. తనచేత అలాంటి పుస్తకాలు తెప్పించుకుంటుంది. ఆప్యాయంగా చూస్తుంది. కానీ ఇవాళ మధ్యాహ్నం మా ఇంటికి రావోయ్, ఎవరూ ఉండరు' అని ఎప్పుడూ అనదు. శేషుగాడు 'అలా ఓపెన్‌గా చెప్పర్రా. మనమే చొరవ తీసుకుని నడుం మీదో, హిప్స్ మీదో చెయ్యేసేయాలి. అప్పుడే వాళ్ళు దగ్గరకు లాక్కుంటారు. లేకపోతే 'నప్పుసుద్దగాడు' అనుకొంటారు! అంటాడు. తనకంతా ధైర్యం చాలటం లేదు. ఆవిడ అమ్మతో చెప్పేస్తే?

చెప్పదేమో! మొన్న టీవీలో ఇచ్చిన ప్రశ్నలకు జవాబు రాసి పంపితే 'వాక్‌మన్' పంపించారు. పట్టుకెళ్ళి చూపిస్తే చాలా మెచ్చుకుంది. 'నా దగ్గిర పాటల కాసెట్లున్నాయి తీసుకెళ్ళు' అంటూ రెండిచ్చింది. వాటిలో కొన్ని ప్రేమగీతాలు ఉన్నాయి. ఒక విరహ గీతం కూడా ఉంది. బహుశా ఆవిడ బాధను, భావాన్నీ ఆ పాట ద్వారా వెలిబుచ్చిందేమో. తనే గ్రహించలేకుండా ఉన్నాడేమో. ఒక పాటలో 'హల్లో కులాసా? ఓ శ్రీనివాసా?' అనే పాటకూడా ఉంది. తన పూర్తి పేరు శ్రీనివాస్ కాబట్టే ఆమె ఆ పాట రికార్డు చేసుకుందేమో!

మూడోసారి కాసెట్ ఇచ్చినప్పుడు వాక్‌మన్లో పాటలు వింటూ మధ్యలో మాటలు వినబడగానే ఉలిక్కి పడ్డాడు వాసు. పొరపాటున రికార్డు అయిపోయినట్టున్నాయి.

'పాటలు రికార్డు చేస్తున్నావా?' రాజేశ్వరి ఆంటీ భర్తగొంతు.

'ఊ' ఆంటీ గొంతు.

'విషాద గీతాలెందుకు?'

'మీ హుషారు కాస్త తగ్గించాలని. రోజూ నిద్ర లేచేసరికి ఒళ్ళు పులిసిపోతోంది. ఇది నొక్కిన ప్లే చేస్తూంటే కాస్త తట్టుకోవచ్చు'.

'విషాదంలోనూ మనస్సును ఆహ్లాదపరిచే గుణం ఉంది తెలుసా?'

'ఏమండోయ్ శ్రీవారూ, దీనిలో వినబడే మూలుగులూ, నిట్టూర్పులూ మీరు రోజూ రాత్రి వినేలాటివి కావు. నిజంగా దుఃఖ భరితమైనవి'.


కొంతసేపు ఏదో పాట వినబడింది. తరువాత

'ఏ పనైనా చేసేటప్పుడు బాక్‌గ్రవుండ్లో పాట వినబడుతూంటే బావుంటుంది కదూ' ఆయన గొంతు.

'ఎందుకూ! వాయించేటప్పుడు తాళం తప్పకుండా చూసుకోడానికే? ఆ పాటగాళ్ళు కూడా అలా చేస్తారేమో! వాళ్ళ ఇంట్లో వాళ్ళకి తెలియాలి, ఆంటీ.

'పోనీ నేను వెళ్ళి వాళ్ళ దగ్గిర నేర్చుకుంటే?'

'వాళ్ళంటే? ఇంట్లో వాళ్ళనా? ఏం నేనొక్కత్తినీ చాలనా?'



'పక్క వాయిద్యాలుండడం కచ్చేరీలో పరిపాటి, కదా!'

'అన్నీ ఇక్కడే ఉన్నాయి. ఏ పక్కకు తిరగమంటారో చెప్పండి, ఆంటీ గొంతులో ఎంత తమకం!

ఆ తరువాత ఒగర్పులు వినబడ్డాయి. నిట్టూర్పులు కూడా. అంతలో కాలింగ్ బెల్ మోత వినవచ్చింది.

'ఇలా ఓపెన్‌గా చేస్తే డిస్టర్బెన్స్ వస్తోంది' అన్నాడు అంకుల్.

'పట్టపగలు ముందు రూమ్‌లో దుకాణం పెడితే ఇంతే మరి. రాత్రి దాకా ఆగలేరు కదా!' దెప్పుతోంది ఆంటీ రొప్పుతూనే.

'నువ్వు మాత్రం?'

'మీకు తగ్గట్టుగా ఉండకపోతే ఎలా? పైకి చూస్తే ముద్దబ్బాయిలా కనబడతారు. మీతో ఉన్నవాళ్లకి తెలుస్తుంది మీ రసికత్వం. అందుకే నేనింత వెర్రిగా తయారయ్యేను' అంది ఆంటీ.

మళ్ళీ కాలింగ్ బెల్ మోగింది.

ఆంటీయే అంటోంది. 'పక్కింటావిడ అయ్యుంటుంది. బెల్ బద్దలు కొట్టుకోనివ్వండి. మీరు మాత్రం ఆపకండి.

ఆ తరువాత మనుషులు కదులుతున్నట్టు చప్పుళ్ళు.

కాసెట్ అంతా విన్నాక వాసుకి మతిపోయింది. రాజేశ్వరి ఆంటీ సంగతి ఇదా? మొగుడితో హాయిగా కులుకుతోంది. అందుకనే తనను దగ్గరికి రానివ్వటం లేదు.

అప్పటికీ తన ఫ్రెండ్ మదన్ అంటూనే ఉన్నాడు. 'ఈ పెళ్ళయిన ఆడాళ్ళంతా ఇంతేరా! వాళ్ళ మొగుడి దగ్గర అన్నీ దొరుకుతాయి. కడుపునిండిన బేరం. మనని వెర్రాళ్ళని చేసి ఆడిస్తూ పనులు చేయించుకుంటారు. మనం వాళ్ళ చుట్టూ తిరిగితే వాళ్ళ 'ఇగో' తృప్తిపడుతుంది. అంతకంటే పెళ్ళికాని పిల్లలయితే నయం. వాళ్ళకి కొత్త అనుభవం ఎలా వుంటుందో చూడాలనిపిస్తుంది. ఈజీగా పడతారు' అని. శేషుగాడే తన బుర్రపాడు చేశాడు. ఈ రాజేశ్వరి ఆంటీతో ఇక లాభం లేదు. మారు మాట్లాడకుండా ఈ కాసెట్ తిరిగి ఇచ్చేసి మామూలుగా ఉంటే సరి. మర్యాదైనా దక్కుతుంది.

వారం రోజులు చూసి వాసు మ్యాసెస్ తగ్గేసరికి రాజేశ్వరి తృప్తిగా నిట్టూర్చింది. బతికిపోయింది. భలే ఆయిడియా తట్టింది. తనోసారి పాటలు రికార్డు చూస్తుంటే మధ్యలో ఆయన వచ్చి పాటల గురించి మాట్లాడితే అవన్నీ రికార్డు అయిపోయినందుకు అప్పుడు తిట్టుకుంది. ఇప్పుడు అవే పనికి వచ్చాయి. ఆయన మామూలుగా మాట్లాడిన డైలాగులకు అమిరేట్లా తను సెక్సీ మాటలతో స్క్రిప్టు తయారు చేసుకుని కాస్త అభినయం జోడించి రెండూ కలిపి రికార్డు చేసేసరికి మంచి ఎఫెక్టు వచ్చింది. వాసుగాడికి బుర్ర తిరిగిపోయి వుంటుంది. అతని దగ్గర తన సిగ్గు పోయిందన్న చిన్న బాధ తప్పిస్తే వేరే ఏ చింతా లేదు తనకిప్పుడు.

ఇదీ రాజేశ్వరి కథ. మళ్ళీ ఆర్నెల్లకొచ్చేసరికి రావు కనబడ్డాడు.